స్పీడ్ పెంచాడు హీరోలా. అంత ధైర్యం ఎలా వచ్చిందో తనకే తెలియలేదు సుభాష్‌కు. చాలా స్పీడుతో ఆ ఎర్ర కారుని చేరుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. అతని బుర్రనిండా అంతులేని ఆలోచనలు. ఆ స్త్రీని రక్షించి వాడికి మంచిబుద్ధి చెప్పాలి. తనపేరు పెద్ద పెద్ద అక్షరాలతో పేపరు ముందు పేజీలో పడాలి. ఆస్త్రీ- అదే తాను రక్షించిన స్త్రీ సినిమాలో హీరోయిన్‌లా ఆమెను పెండ్లాడమని తన చెంతకువచ్చి ప్రాధేయపడాలి. ఇవీ సుభాష్ ఆలోచనలు. కారు శరవేగంతో పోతోంది. ఇక లాభం లేదని తన బుల్లెట్‌ను అడ్డదారిన పోనిచ్చాడు సుభాష్ తెలివిగా. కారుకంటే వేగంగా పోనిచ్చి ఆ కారుకు అడ్డుగా నిలిపాడు తన బుల్లెట్‌ను సుభాష్. కారు సడన్ బ్రేకుతో ఆగింది. సుభాష్ విజయగర్వంతో "ఏరా బుద్ధిలేదూ ఒకఆడ.." అనే సరికే. "అడ్డులేవోయ్ ముందు. ఇవతల ఈవిడకు నొప్పులొస్తున్నాయని ఆసుపత్రికి తీసుకెళుతుంటే మధ్యలో ఏమిటి నీ వెధవ గోల. తప్పుకో." అని కారును బుల్లెట్ ప్రక్కనుంచి విసురుగా పోనిచ్చాడు డ్రైవర్. అప్పుడే ఆ కారులో ఒక స్త్రీ బాధతో మెలికలు తిరిగిపోతూండటం చూశాడు సుభాష్.

ఇక నోరెళ్ళబెట్టడం సుభాష్ వంతైంది.

---

ఓ డి. ఇ. వో.గారికి రోజూ పచ్చిమిరపకాయ బజ్జీలు తినడం బాగా అలవాటు.




ఒక రోజు అలా తిని వస్తూ తోవలో కనబడిన ఓ స్కూల్లో జొరబడి హఠాత్తుగా ఇన్‌స్పెక్షన్ మొదలెట్టాడు. అయితే పక్క క్లాసులో నుంచి విపరీతమైన గొడవ వినబడుతూండేసరికి, కోపంగా ఆ క్లాసులోకి నడిచి అక్కడ గట్టిగా అరుస్తున్న ఓ కుర్రాడిని చొక్కా పట్టుకొని లాక్కొచ్చి తనకుర్చీ పక్కనే గోడకుర్చీ వేయమన్నాడు.

"అదికాదండీ! నేను...." అంటూ ఏదో చెప్పబోయాడా కుర్రాడు.

"నోర్మూసుకో! మాట్లాడావంటే పళ్ళు రాలగొడతాను." అన్నాడాయన.

"నేను.... చెప్పేది.... కొంచెం...."

ఇలా లాభం లేదని ఆ కుర్రాడి గూబ గుయ్‌మనిపించాడు డి. ఇ. వో.

"నోర్మూసుకొని ముందు గోడకుర్చీ వేస్తావా. లేదా?" అన్నాడు మళ్ళీ చెయ్యి లేపుతూ.

ఆ కుర్రాడు గోడకుర్చీ వేశాడు. కాసేపటి తర్వాత మళ్ళీ ప్రక్క క్లాసులోకి నడిచారాయన.

ఆ క్లాసు కుర్రాళ్ళు అందరూ ఆయనను చూడగానే లేచి నిలబడ్డారు

"కూర్చోండి! ఇంతకూ మీ టీచరేడీ?" అడిగాడాయన

కొద్ది నిమిషాల నిశ్శబ్దం తరువాత ఓ గొంతు నెమ్మదిగా అంది. "ఇందాక మీరు కాలర్ పట్టుకొని లాక్కుపోయింది మా టీచర్నేనండి!"

---

## ఔను! నిజం!

మా పురుషత్వం
వ్యభిచరించాలనుకుంటే —
కొనుక్కుంటుంది.
'సంసారం' చేయమంటే —
అమ్ముడుపోతుంది.

— నెల్లుట్ల జగన్

---

ప్రయాణాలు మనిషికి జ్ఞానాన్ని యిస్తాయని ఒక ఆంగ్ల కవి అన్నారు.




అనుభవంమీద అది నిజమే అని తెలిసింది.

నేను తరచుగా ప్రయాణాలు చేస్తూ

